

చిన్నారి గుండెకు చేయూత

● సత్య సాయి సంజీవని ఆసుపత్రి ప్రారంభం



చికిత్స పొంది ఆరోగ్యంగా ఉన్న బాలుడికి సర్టిఫికెట్‌ను అందజేస్తున్న మధుసూదనా సాయి

కొండపాక, సెప్టెంబరు 14 : చిన్నారుల గుండెకు భరోసా లభించనుంది. పేదలకు ఉచితంగా అత్యాధునిక వైద్య సేవలు అందించేందుకు జిల్లాలోని కొండపాక శివారు ఆనంద నిలయం సమీపంలో సత్యసాయి సేవా సంస్థ ఆధ్వర్యంలో రూ.60 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన సత్యసాయి చిన్న పిల్లల గుండె చికిత్స కేంద్రాన్ని ట్రస్ట్ సద్గురు మధుసూదన సాయి శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ మాజీ సలహాదారు కేవీ రమణాచారి, సత్యసాయి చిల్డ్రన్స్ కార్డియాలజీ సెంటర్‌లో 16 వేల చిన్నపిల్లల గుండె ఆపరేషన్ చేసిన డాక్టర్ అనగ తులసి, సత్యసాయి సంజీవని చైల్డ్ హార్ట్ కేర్ సెంటర్ చైర్మన్ శ్రీనివాస్, ఉదయ్ పిలాని రాంప్రసాద్, బీవీఆర్ మోహన్ రెడ్డి, రవి వడ్లపూడి, శరత్ మాల్యా తదితరులు మాట్లాడారు. చిన్నపిల్లల ఆపరేషన్ జరిగి ఆరోగ్యంగా ఉంటున్న ముగ్గురికి ఈ సందర్భంగా మధుసూదనా సాయి సర్టిఫికెట్ బహుమతిని అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కూర రఘోత్తమ్ రెడ్డి, డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి, చిట్టి మాధురి, కాంగ్రెస్ నాయకుడు అనంతల శ్యామ్ మోహన్, జీవన్ రెడ్డి, జగన్నాథ శర్మ, పెద్ది వైకుంఠం, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన సత్యసాయి భక్తులు, ప్రశాంతి నికేతన్ విద్యార్థులు పాల్గొన్నారు.

డ్రగ్స్ కిట్

మత్తుబాబుల గుట్టురట్టు

డ్రంకెన్ డ్రైవ్ మాదిరిగా డ్రగ్స్ టెస్టులు

ఏబోన్ యూరిన్ టెస్టింగ్ కిట్‌తో నిమిషాల్లో రిజల్ట్

జిల్లాలో 100 కిట్లు రెడీ.. ఎస్‌హెచ్‌వో పోలీసులకు పంపిణీ

సిద్దిపేట క్రైం, సెప్టెంబరు 14 : పోలీసులు బ్రీత్ అనలైజర్ పరికరంతో డ్రంకెన్ డ్రైవ్ టెస్టులు నిర్వహించి మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న మందుబాబులను పట్టుకుంటారు. అలాగే. గంజాయి, డ్రగ్స్ తీసుకున్న మత్తుబాబుల గుట్టురట్టు చేసేందుకు డ్రగ్స్ టెస్టులు అందుబాటులోకి వచ్చాయి. రాష్ట్రంలో యాంటీ నార్కోటిక్స్ బ్యూరో డ్రగ్స్ తీసుకునే వారిని గుర్తించేందుకు ప్రత్యేకంగా ఏబోన్ యూరిన్ టెస్టింగ్ కిట్‌ను తయారుచేశారు. డ్రగ్స్ తీసుకున్న వారిని ఐదు నిమిషాల్లో ఈ పరికరం గుర్తిస్తుంది. జిల్లాలో గంజాయి, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలు వినియోగాన్ని పూర్తిగా నివారించేందుకు డ్రగ్స్ తీసుకునే వారిని పట్టుకునేందుకు ఈ కిట్లను జిల్లాకు పంపిణీ చేశారు.

వారం కింద తీసుకున్నా..

జిల్లాలో కొంతమంది యువత గంజాయి, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలకు అలవాటు పడి జీవితాన్ని చిన్నాభిన్నం చేసుకుంటున్నారు. జిల్లాలో డ్రగ్స్ చలామణి అవుతున్న ప్రాంతాలను పోలీసులు హాట్‌స్పాట్‌లుగా గుర్తించి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తున్నారు. ఎవరైనా డ్రగ్స్ తీసుకున్నట్లు అనుమానం వస్తే వెంటనే ఏబోన్ యూరిన్ టెస్టింగ్ కిట్‌తో పరీక్షిస్తున్నారు. ఐదు నిమిషాల్లో టెస్టు పూర్తవుతుంది. ఈ కిట్ వివిధ రకాల డ్రగ్స్‌ను గుర్తిస్తుంది. పరికరంలోని అన్ని కాలమ్‌లో రెడ్ లైన్ వస్తే ఎలాంటి డ్రగ్స్ తీసుకోనట్లు నిర్ధారిస్తారు. ఏ కాలమ్ లైన్‌లో రెడ్‌లైన్ రాకపోతే డ్రగ్స్ తీసుకున్నట్లుగా గుర్తిస్తారు. పరికరంలో సీ దగ్గర ఎలాంటి లైన్ రాకపోతే కిట్టు పని చేయడంలేదని భావిస్తారు. ఒకవేళ డ్రగ్స్ తీసుకుంటే అది ఏ రకమైనది అని కోడ్ ద్వారా తెలిసిపోతుంది. డ్రగ్స్ తీసుకున్న వ్యక్తి వారం రోజుల్లోపు ఈ పరికరం గుర్తిస్తుంది.



పోలీసులకు డ్రగ్స్ టెస్టింగ్ కిట్లను అందజేస్తున్న సీపీ అనురాధ(ఫైల్)

ఎంతటి వారినైనా వదిలిపెట్టేది లేదు



గంజాయి, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలను ఉక్కుపాదంతో అణచివేస్తాం. ఎవరైనా ఎక్కడైనా మత్తు పదార్థాలు అమ్ముతున్నా, భద్రపరిచినా సమాచారం ఉంటే వెంటనే డయల్ 100 కు, సిద్దిపేట పోలీస్ కంట్రోల్ రూమ్ వాట్సాప్ నంబర్ 8712667100కు ఫోన్‌చేసి తెలపాలి. అందరూ పోలీస్ శాఖకు సహకరించాలి. డ్రగ్స్ కేసులో ఎంతటి వారు ఉన్నా వదిలిపెట్టే ప్రసక్తే లేదు. విద్యార్థులు, యువకులు అనవసరంగా గంజాయి, డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలకు అలవాటు పడి జీవితాన్ని నాశనం చేసుకోవద్దు.

– డాక్టర్ బి.అనురాధ, సిద్దిపేట సీపీ

ఇప్పటివరకు 15 మందిపై కేసులు

జిల్లాకు యాంటీ నార్కోటిక్స్ బ్యూరో సంస్థ 100 కిట్లను పంపిణీ చేసింది. అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని ఎస్‌హెచ్‌వోలకు శిక్షణనిచ్చి పోలీస్ కమిషనర్ డాక్టర్ బి.అనురాధ వాటిని పంపిణీ చేశారు. ఈ పరికరాలు రాకముందే జిల్లాలో గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల రవాణాను పూర్తిగా నివారించేందుకు పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ప్రత్యేకంగా నార్కోటిక్ డాగ్ స్క్వాడ్‌తో అనుమానాస్పద ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించి హాట్‌స్పాట్‌లుగా గుర్తించి నిరంతరం నిఘా ఏర్పాటు చేశారు. ప్రస్తుతం టెస్టింగ్ కిట్లతో మత్తు పదార్థాలు తీసుకున్న అనుమానితులకు పరీక్షలు నిర్వహిస్తున్నారు. డ్రగ్స్ తీసుకున్నట్లు నిర్ధారణ అయితే వెంటనే కేసులు నమోదు చేస్తున్నారు. ఇప్పటివరకు కొమురవెల్లి, ములుగు, సిద్దిపేట జిల్లా కేంద్రం, పలు ప్రాంతాల్లో మొత్తం 15 మందికి ఏబోన్ యూరిన్ టెస్టింగ్ కిట్టుతో పరీక్షలు నిర్వహించి కేసులు నమోదు చేశారు.

ఉపాధ్యాయులు వ్యక్తులు కాదు.. శక్తి

● అందరి సహకారంతోనే టెన్త్‌లో అగ్రగామిగా నిలుస్తున్నాం
● పిల్లలను చదివించడమే ఆస్తిగా తల్లిదండ్రుల భావన
● టీచర్లకు రూ.5 లక్షల బీమా చేస్తా
● మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు



ప్రైవేట్ పాఠశాల ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న మాజీమంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు

సిద్దిపేట టౌన్, సెప్టెంబరు 14 : టీచర్లు వ్యక్తులు కాదు, శక్తులని, ఒక్కో ఉపాధ్యాయుడు ఒక్కో ప్రతిభతో విద్యార్థులను తీర్చిదిద్దే శక్తి ఉందని మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. శనివారం సిద్దిపేట పట్టణంలోని పోలీస్ కన్వె న్షన్ హాల్‌లో ట్రెస్మా ఆధ్వర్యంలో నిర్వహించిన గురుపూజో త్సవ కార్యక్రమంలో జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలలకు చెందిన ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ మీ ప్రయత్నం, కృషితోనే పదో తర గతి ఫలితాల్లో సిద్దిపేట జిల్లా అగ్రగామిగా నిలిచిందన్నారు. ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల చిత్తశుద్ధితోనే మంచి ఫలితాలు వచ్చాయని, కొద్ది తేడాతో ఈ ఏడాది పదిలో రెండో స్థానంలో ఉన్నామని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే వారికంటే ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య అధి కంగా ఉన్నారని తెలిపారు. పిల్లలను బాగా చదివించడమే ఒక ఆస్తి అనే భావన తల్లిదండ్రులలో వచ్చిందని, అందుకే విద్య విషయంలో తల్లిదండ్రులు రాజీ పడకుండా, ఖర్చు ఎంతైనా సరే అవసరమైతే ఒకపూట తక్కువ తిని చదివిపిస్తు న్నారని చెప్పారు. జిల్లా గౌరవం పెంచినందుకు, ప్రైవేట్ ఉపా ధ్యాయులందరికీ రూ.5 లక్షల ఉచిత బీమా పథకం తన సొంత డబ్బులతో అందిస్తానని చెప్పారు. విద్యార్థులలో నాలెడ్జ్ ఉంది కానీ, మాట్లాడే తత్వం పెంచేలా కృషి చేయాలని అన్నారు. కుటుంబ సంస్కృతి పెరగాలని, బంధాలు బలపడే విధంగా ఉపాధ్యాయులు బోధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ యాదవరెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ రాజనర్సు ట్రెస్మా నాయకులు సోమేశ్వర్‌రెడ్డి, ఎడ్ల శ్రీనివాస్‌రెడ్డి, గౌతమ్ స్కూల్ ప్రిన్సిపాల్ విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేటు పాఠశాలలపై వివక్ష తగదు

సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వ, ప్రైవేటు ఉపాధ్యాయుల మధ్య తేడా చూపుతూ ఇటీవల మాట్లాడారని, అది దురదృష్టకరమ న్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో జీతాలు తక్కువ ఉండచ్చు కానీ, సామర్థ్యం విషయంలో బాగా ఉన్నారని తెలిపారు. సీఎం హోదాలో వివక్ష ఉండొద్దని సూచించారు. ప్రభుత్వ పాఠశాల లను మెరుగుపరచాలని, అంతేకానీ ప్రైవేట్ పాఠశాలలపై చిన్నచూపు తగదని విమర్శించారు. తెలంగాణ వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే వారికంటే ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య అధికంగా ఉన్నారని వివరించారు. దక్షిణ భారతదేశం అంటే కేంద్ర ప్రభుత్వాలు చిన్నచూపు చూస్తున్నా యని మండిపడ్డారు.

జర్నలిస్టులకు అండగా ఉంటాం

సిద్దిపేట అర్బన్, సెప్టెంబరు 14 : ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధులుగా ఉంటూ ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి పనిచే స్తున్న జర్నలిస్టులకు తాను ఎప్పుడు అండగా ఉంటానని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. సిద్దిపేట అర్బన్ మీడియా పాయింట్ (అర్బన్ ప్రెస్ క్లబ్) కార్యాలయాన్ని శని వారం ఆయన ప్రారంభించారు. పూజా కార్యక్రమంలో పాల్గొని అర్బన్ కమిటీని ఆశీర్వదించారు. నూతనంగా ఎన్నికైన అర్బన్ మీడియా కమిటీని అభినందించారు.

11 ఏళ్ల.. నిరీక్షణకు తెర

● మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల బదిలీలు
● తెల్లవారుజామున ఆర్డర్ కాపీలు
● ఉమ్మడి జిల్లాలో 26 స్కూళ్లలో 400 మందికిపైగా బదిలీలు

జగదేవ్‌పూర్, సెప్టెంబరు 14 : ఎట్టకేలకు మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల బదిలీల ప్రక్రియ పూర్తయింది. 11 సంవత్సరా లుగా బదిలీలు లేక ఒకేచోట పనిచేస్తున్న మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు ఊరట లభించింది. ఎంతో కాలంగా నిరీక్షి స్తున్న బదిలీలకు తెరబడినట్లు అయింది. 2013 సంవత్స రంలో మోడల్ స్కూల్‌లను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టగా ఆరో తరగతి నుంచి 12వ తరగతి వరకు క్లాసులు నిర్వహిస్తు న్నారు. చాలా కాలంగా బదిలీలు చేపట్టాలని ఉపాధ్యాయ సంఘాలు ప్రభుత్వాన్ని కోరుతున్నాయి. కాగా గతేడాది బది లీల కోసం ప్రభుత్వం చర్యలు చేపట్టగా పలువురు కోర్టును ఆశ్రయించడంతో బ్రేక్ పడింది. ఇటీవల కోర్టు బదిలీలు సబబే అని తేల్చడంతో ప్రక్రియను చేపట్టారు. శనివారం తెల్లవారు జామున ఉపాధ్యాయులందరినీ బదిలీలు చేస్తూ ఆర్డర్ కాపీలు అందజేశారు. తెల్లవారుజామున 4 గంటల నుంచి ఉదయం వరకు ఆర్డర్ కాపీలు అందజేశారు. ఆర్డర్ కాపీలను పొందిన ఉపాధ్యాయులు ఆగమేఘాలపై బదిలీ అయిన పాఠ శాలకు వెళ్లి జాయిన్ అయ్యారు. పాఠశాల ప్రిన్సిపాల్‌కు ఆర్డర్ కాపీలు అందజేశారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో మొత్తం 26 మోడల్ స్కూల్‌లు ఉండగా 400 మందికిపైగా ఉపాధ్యా యులు బదిలీ అయ్యారు. సిద్దిపేట జిల్లాలో 14 మోడల్ స్కూల్ ఉండగా 200పైగా టీచర్లు బదిలీ అయినట్లు అధికా రులు తెలిపారు.



జగదేవ్‌పూర్ మోడల్ స్కూల్‌లో జాయిన్ అవుతున్న ఉపాధ్యాయుడు

బేస్ బాల్ పోటీల్లో జిల్లా విజయకేతనం

5

పంటలకు కోతుల తంటా..!

● గుంపులుగా చేన్లపై దాడి
● సోలార్ కంచెలను దాటి హంగామా
● అడవి పందులతోనూ తప్పని బెడద
● పంటను కాపాడుకోలేక రైతుల పరేషాన్



అడవి పందుల దాడిలో నష్టపోయిన మొక్కజొన్న పంట

సిద్దిపేట రూరల్, సెప్టెంబర్ 14 : పంటలు ఏపుగా పెరిగి కాత దశకు చేరుకునే దశలో అడవి పందులు, కోతులు దాడి చేసి ధ్వంసం చేస్తుండడంతో రైతులు దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నారు. ఆరుతడి పంటలతో అధిక లాభాలు గడించవచ్చునని సాగు చేస్తే పంట రక్షణ కోసం రైతులు పాట్లు తప్పడం లేదు. వాటి బారి నుంచి పంటలను కాపాడుకునేందుకు చేసిన ప్రయత్నాలు ఫలించడం లేదు. దీంతో రైతులకు కంటిమీద కునుకు లేకుండా పోయింది. అడవి పందులు పదుల సంఖ్యలో, గుంపులుగా మొక్కజొన్న, కూరగాయాల పంటలపై దాడి చేసి నాశనం చేస్తున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక కోతుల గుంపులు వస్తే చాలు పంట చేనుకు కాపాలా ఉన్న రైతులు పారిపోవాల్సిందే. ఆయా గ్రామాల్లోని రైతులు సాగు చేస్తున్న పంటల చుట్టూ పాత చీరలను, కంచెలుగా, మరికొంత మంది రైతులు దారాలను లేదా తీగలను, సన్నని వలను ఏర్పాటు చేసుకుంటున్నారు. కొందమంది రైతులు పంట చేను చుట్టూ ఇనుప వైర్లు ఏర్పాటు చేసుకున్నారు. కొందరు ఖర్చుకు సైతం వెనకడుగు వేయకుండా సోలార్ ఫెన్సింగ్ వేస్తున్నారు. రైతులు ఎన్ని రకాల పాట్లు పడుతున్నప్పటికీ వాటిని అదుపు చేయలేకపోతున్నారు. దీంతో చేతికంది వచ్చిన పంట చేజారి తీరని నష్టాన్ని మిగుల్చుతున్నాయి. రాత్రి సమయంలో రైతులు మొక్కజొన్న పంట కాపాలా ఉండాల్సి వస్తోంది. ఓవైపు పంటలపై దాడి చేయడమే కాకుండా కోతుల గుంపులు గ్రామాల్లో చేరి ఇళ్లపై కప్పులను సైతం ధ్వంసం చేస్తున్నాయి.



కోదండరావుపల్లిలో చేన్ల పక్కన ఇళ్లపై కోతుల గుంపులు

చేతికి వచ్చిన పంటను ధ్వంసం చేశాయి



రెండు ఎకరాల్లో మొక్కజొన్న పంట వేశాను. పంట చేతికి వచ్చే సమయంలో అడవి పందుల గుంపు చేనుపై పడి ధ్వంసం చేశాయి. పెట్టుబడి నష్టపోతున్నాం. రాత్రి అయితే.. అడవి పందులు, పగలు కోతుల గుంపులు పంటలను నాశనం చేస్తున్నాయి. నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి.

– పోతిరెడ్డి అంజయ్య, రైతు, మల్యాల

సోలార్ ఫెన్సింగ్‌ను దాటుకుని..



అడవి పందుల బారి నుంచి పంటను కాపాడుకునేందుకు పంట చుట్టూ సోలార్ వైరుతో కంచెను ఏర్పాటు చేసుకున్నాం. కొంత వరకు అడవి పందులను అదుపు చేసినప్పటికి, కోతులతో పరేషాన్ ఉంది. సోలార్ ఫెన్సింగ్‌ను దాటుకుని నష్టపరుస్తున్నాయి. ప్రభుత్వం అడవి పందులు, కోతుల నివారణకు చర్యలు తీసుకోవాలి

– నాగరాజు, రైతు, నారాయణరావుపేట

ఎల్లమ్మ చెరువు వద్ద ఆరోగ్య గణపతి





ఎల్లమ్మ చెరువు తూము వద్ద ఏర్పాటు చేసిన గణపతి మండపం వద్ద యోగాసనాలు వేస్తున్న ఎంఎండీ సభ్యులు

హుస్నాబాద్, సెప్టెంబరు 14 : హుస్నా బాద్ పట్టణంలోని ఎల్లమ్మ చెరువు తూము వద్ద ఎంఎండీ (మార్నింగ్ మానిటెరీ డ్యూటీ) ఆధ్వర్యంలో వినూత్నంగా ఏర్పాటు చేసిన ఆరోగ్య గణపతి ఎనిమిది రోజులుగా నిత్యపూజలు అందు కుంటున్నారు. ప్రతీ రోజు చెరువు వద్ద వాకింగ్, స్విమ్మింగ్, యోగాసనాలు చేసే ఎంఎండీ సభ్యులు దీనిని ఏర్పాటు చేశారు. శనివారం తెల్లవారుజా మున 5.30 గంటల నుంచి 9 గంటల వరకు ఆరోగ్య గణపతి మండపం వద్ద సభ్యులు వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. చెరువు కట్టపై వాకింగ్, జాగింగ్ చేసిన అనంతరం చెరువులో ఈత కొట్టారు. అనంతరం యోగాసనా లతో పాటు భజన కీర్తనలు పాడారు. చివరగా అన్ని రకాల పండ్లు, రాగి జావను ప్రసాదంగా స్వీకరించారు. ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతీ రోజు వ్యాయామం, యోగాసనాలు వేయాలని, దీనిని ప్రతీ ఒక్కరికీ తెలిపేందుకు ఆరోగ్య గణపతిని ఏర్పాటు చేశామని సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మెన్ బొలిశెట్టి సుధాకర్, కౌన్సిలర్ పెరుక భాగ్యరెడ్డి, కానిస్టేబుల్ నీలం సంపత్, మెతుకు కొమురయ్య, పుల్లయ్య, రాజు, అశోక్, రాములు, లక్ష్మారెడ్డి తదితరులున్నారు.

రోడ్డంతా గుంతలే..



● ఒళ్లు హూనం.. షెడ్లకు వాహనాలు
● తరుచూ రోడ్డు ప్రమాదాలు

5

రామాయంపేట కాలువలోకి నీరు వదలండి



● అధికారులను కోరుతున్న రైతులు

6

కొనసాగుతున్న సోషల్ ఆడిట్



సోషల్ ఆడిట్ నిర్వహిస్తున్న దృశ్యం

కల్హేర్, సెప్టెంబరు 14: సిర్గాపూర్ మండల పరిధిలోని 27 గ్రామపంచాయతీల్లో శనివారం నుంచి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సోషల్ ఆడిట్ కొనసాగుతున్నట్లు సిర్గాపూర్ ఎంపీడీవో మల్సూర్‌నాయక్, ఈజీఎస్ ఏపీవో బస్వరాజ్ తెలిపారు. 2023 ఏప్రిల్ 1 నుంచి 2024 మార్చి 31 వరకు మండలంలోని అన్ని గ్రామపంచాయితీల్లో చేపట్టిన ఈజీఎస్ పనులపై ఆడిట్ నిర్వహిస్తారని వారు తెలిపారు. ఇందుకోసం ఒక ఎస్ఆర్పీ ఆధ్వర్యంలో 13 మంది డీఆర్పీలు సామాజిక తనిఖీ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ ఆడిట్ ఈనెల 22 వరకు కొనసాగుతుందని, 23న సిర్గాపూర్‌లోని ఎంపీపీ కార్యాలయ ఆవరణలో ప్రజాదర్బార్ నిర్వహించనున్నట్లు ఎంపీడీవో, ఎంపీవో తెలిపారు.

ప్రతిభకు పురస్కారం అభినందనీయం



ఇంటర్‌లో ప్రతిభచాటిన భవాని, తల్లిదండ్రులను సన్మానిస్తున్న అధికారులు, నాయకులు

జహీరాబాద్, సెప్టెంబరు 14: ప్రతిభచాటిన విద్యార్థులకు లింగాయత్ సమాజ్ ఉద్యోగులు, నాయకులు పురస్కారాలు, సన్మానాలు చేయడం అభినందనీయమని హైదరాబాద్ అదనపు ఎస్పీ విశ్వప్రసాద్ పేర్కొన్నారు. శనివారం జహీరాబాద్ పట్టణంలోని దత్తగిరి కాలనీలోగల బసవేశ్వర మండపంలో లింగాయత్ సమాజ్ ఉద్యోగులు పదో తరగతి, ఇంటర్ ఫలితాల్లో ప్రతిభచాటిన విద్యార్థులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థుల్లో సంస్కారంతో కూడిన విద్య ఉంటే భవిష్యత్తులో మంచి ప్రయోజకులు అవుతారన్నారు. గురువులైనా, తల్లిదండ్రులైనా పిల్లలను సమాజానికి ఉపయోగపడే విధంగ తయారుచేయాల్సిన అవసరం ఉందన్నారు. లింగాయత్ సమాజ్ జిల్లా అధ్యక్షుడు మధుశేఖర్ తదితరులు మాట్లాడుతూ విద్యార్థుల్లో పోటీతత్వం అత్యవసరమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రీయ బసవదళ్ రాష్ట్ర అధ్యక్షుడు శంకర్‌పాటిల్, సమాజ్ ఉద్యోగ సంఘం, లింగాయత్ సమాజ్ నాయకులు నాగేశ్వర్, విజయ్‌కుమార్, సుభాష్, ఆశోక్ చెంద్రే, ప్రభుకుమార్, నవీన్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు



నుజ్జునుజ్జయిన బైక్

మనోహరాబాద్, సెప్టెంబరు 14: రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. ఎస్ఐ సుభాష్‌గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. మనోహరాబాద్ మండల కేంద్రానికి చెందిన ర్యాకాల సాయి సుశాంక్, తన స్నేహితుడు అభిలాష్‌రెడ్డి శుక్రవారం రాత్రి బైక్‌పై మనోహరాబాద్ నుంచి కాళ్లకల్ వెళ్లి తిరిగి వస్తున్నారు. దండుపల్లి ఐటీసీ పరిశ్రమ 44వ జాతీయ రహదారి తెలంగాణ క్రీడా ప్రాంగణం వద్దకు రాగానే వెనక నుంచి వేగంగా వచ్చిన బొలెరో వాహనం బైక్‌ను ఢీకొట్టింది. ఈ ఘటనలో సాయి సుశాంక్, అభిలాష్‌రెడ్డికి తీవ్రగాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న స్నేహితులు క్షతగాత్రులను మేడ్చల్‌లోని ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించారు. ఈ ఘటనకు కారకుడైన బొలెరో వాహనం డ్రైవర్ వాహనాన్ని అక్కడే వదిలేసి వెళ్లిపోయాడు. ర్యాకాల సాయి సుశాంక్ బంధువు ర్యాకాల సురేష్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

బొంతపల్లిలో గుర్తు తెలియని మృతదేహం లభ్యం

గుమ్మడిదల, సెప్టెంబరు 14: గుమ్మడిదల మండలం బొంతపల్లి పారిశ్రామికవాడలో గుర్తు తెలియని మృతదేహం లభ్యమైనట్లు ఎస్ఐ మహేశ్వర్‌రెడ్డి తెలిపారు. ఆయన వివరాల ప్రకారం.. బొంతపల్లి పారిశ్రామికవాడలోని రక్షిత్ డ్రగ్స్ పరిశ్రమ వెనకాల గుర్తు తెలియని వ్యక్తి చెట్టుకు ఉరేసుకుని మృతిచెందినట్లు.. గ్రామపంచాయతీకి సమాచారం ఇచ్చారు. బిల్ కలెక్టర్ గౌరీశంకర్, పెద్దరాజ్ సంజీవరెడ్డితో కలిసి వెళ్లి చూడగా.. సర్వే నంబరు 466లో వ్యక్తి ఉరేసుకుని మృతిచెంది కుళ్లిపోయిన స్థితిలో కనిపించాడు. మృతుడి వయస్సు 35 నుంచి 40 ఏళ్లు ఉంటుందని, ఐదురోజుల క్రితమే ఉరేసుకుని చనిపోయినట్లు అక్కడ పరిస్థితిని చూస్తే తెలుస్తుందన్నారు. మృతుడు ఆకుపచ్చ, నల్ల రంగు లుంగీ, తెల్ల బ్లూ కలర్ చొక్కా ధరించాడని, ఆచూకీ తెలిసిన వారు గుమ్మడిదల పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాలని ఎస్ఐ కోరారు. బిల్ కలెక్టర్ గౌరీశంకర్‌గౌడ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

మరో ఘటనలో..

ఓ యువకుడు అనుమానాస్పద స్థితిలో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎస్ఐ మహేశ్వర్‌రెడ్డి కథనం ప్రకారం.. ఒరిస్సా రాష్ట్రానికి చెందిన దిభాకర్ బెహరా(19) అన్నారం గ్రామంలోని ప్రకృతివనం వెనకభాగంలో రేకులషెడ్డులో అద్దెకు నివాసముంటున్నాడు. అయితే శనివారం ఉదయం ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడని సమాచారం రావడంతో.. మృతుడి చిన్నాన్న రవీందర్, అతడి స్నేహితులు వెళ్లి చూడగా బెహరా విగతజీవిగా కనిపించాడు. మృతుడి చిన్నాన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మహేశ్వర్‌రెడ్డి తెలిపారు.

సామాజిక బహిష్కరణపై విచారణ


గౌతోజీగూడెంవాసులతో మట్లాడుతున్న వెంకట్ రెడ్డి

మనోహరాబాద్, సెప్టెంబరు 14: మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం గౌతోజీగూడెంలో ఓ కుటుంబాన్ని సామాజిక బహిష్కరణ చేసిన విషయంపై శనివారం తూప్రాన్ డీఎస్పీ వెంకట్‌రెడ్డి గ్రామంలో పర్యటించి విచారణ చేపట్టారు. గత మంగళవారం గ్రామానికి చెందిన చంద్రం, అతని తమ్ముడు అర్జున్ శుభకార్యాలకు డప్పు కొట్టడం లేదన్న కారణంతో తమను సామాజిక బహిష్కరణ చేశారంటూ జిల్లా ఎస్పీకి ఎక్స్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు గ్రామానికి చెందిన 19 మందిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆవాలతో గణపతి చిత్రం



గజ్వేల్, సెప్టెంబరు 14: గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గజ్వేల్ పట్టణానికి చెందిన రామ కోటి భక్త సమాజం వ్యవస్థాపక అధ్యక్షుడు రామరాజు శనివారం ఆవాలతో గణపతి చిత్రాన్ని తయారు చేసి ఆవిష్కరించారు.

వినాయకుడి వద్ద ముస్లిం అన్నదానం


అన్నదానం నిర్వహిస్తున్న మహమ్మద్ గౌస్

నిజాంపేట, సెప్టెంబరు 14 :మండల పరిధిలోని రాంపూర్‌లో గాంధీ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి మండపం వద్ద గ్రామానికి చెందిన మహమ్మద్ గౌస్ అనే ముస్లిం వ్యక్తి తన సొంత ఖర్చులతో అన్నదానం చేశారు. ఈ సందర్భంగా గ్రామ యువకులు అతడికి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

అడవి పందుల దాడిలో వరి పంట ధ్వంసం


అడవి పందుల దాడిలో ధ్వంసమైన వరి పంట

చిన్నశంకరంపేట, సెప్టెంబరు 14 : మండలంలోని మలుపల్లిలో రైతు చిటుకుల లక్ష్మణ్ రెండు ఎకరాల వరి పంటను సాగు చేశాడు. పంట చేతి కొచ్చే సమయంలో అడవి పందులు పంటను పూర్తిగా ధ్వంసం చేశాయి. అప్పు చేసి పంట సాగు చేశానని ప్రభుత్వం నష్టపరిహారాన్ని అందించి ఆదుకోవాలని బాధితుడు కోరాడు.

మంత్రుల కమిటీని రద్దు చేయాలి

● ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ వ్యతిరేక పోరాట కమిటీ డిమాండ్


మాట్లాడుతున్న ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ వ్యతిరేక పోరాట కమిటీ నాయకులు

నిజాంపేట, సెప్టెంబరు 14 : ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ అమలు కోసం తెలంగాణ ప్రభుత్వం నియమించిన మంత్రుల కమిటీని వెంటనే రద్దు చేయాలని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి డిమాండ్ చేసింది. నిజాంపేటలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జాతీయ మాల మహానాడు రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు ర్యాకం శ్రీరాములు మాట్లాడుతూ ఎస్సీల అభిప్రాయాన్ని సేకరించకుండా వర్గీకరణ అమలు పేరుతో కమిటీ వేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమన్నారు. ఏకపక్షంగా ఉన్న మంత్రుల కమిటీతో మాల, మాల ఉప కులాలకు ఏమాత్రం న్యాయం జరగదన్నారు. ఈ కమిటీ స్థానంలో న్యాయమూర్తితో కమిషన్ వేయాలన్నారు. కార్యక్రమంలో మాల మహానాడు మండల అధ్యక్షులు బండారు చంద్రయ్య, దుబాసి సంజీవ్, రాగుల బాబు, ఎండపల్లి వినోద్, టంకరి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

కూలిన ఇంటి గోడ.. తప్పిన ప్రమాదం


జగ్గంపేటలో వర్షాల ప్రభావంతో కూలిన పెంకుటిల్లు

చిలప్‌చెడ్, సెప్టెంబరు 14: ఇంటి గోడ కూలిన ఘటన మండలం పరిధిలోని జగ్గంపేటలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన రాజిపేట భిక్షపతికి చెందిన పెంకుటిల్లు ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిని శనివారం ఉదయం గోడ ఆకస్మాత్తుగా కూలిపోయింది. ఆ సమయంలో ఇంట్లో, ఆ పరిసరాల్లో ఎవరూ లేకపోవడంతో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. ఇల్లు కూలిపోవడంతో తన కుటుంబానికి నిలువనీడ లేకుండా పోయిందని, ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు వేడుకున్నారు.

కాలుష్య జలాలు తాగి పాడిగేదె మృతి

జిన్నారం, సెప్టెంబరు 14: జిన్నారం మండం కాజీపల్లిలో కాలుష్య జలాలు తాగి పాడిగేదె మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. ఓ నెమలి కూడా మృత్యు వాత పడిందన్నారు. మృతి చెందిన పాడిగేదె ఎవరిదన్న విషయం తెలియరాలేదు.

రోడ్డంతా గుంతలే..

ఒళ్లు హూనం.. షెడ్లకు వాహనాలు

● తరచూ రోడ్డు ప్రమాదాలు
● పట్టించుకోని అధికారులు
● వెంటనే మరమ్మతులు చేయాలని విజ్ఞప్తి


గజ్వేల్: అధ్వానంగా మారిన అల్వాల్ రహదారి


నంగునూరు : వెంకటాపూర్ పాలమాకుల మధ్య రోడ్డుకు పగుళ్లు


ఉమ్మడి జిల్లాలోని పలు మండలాల్లో ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్లన్నీ దెబ్బతిన్నాయి. పలుచోట్ల రహదారులు కోతకు గురికాగా, కొన్ని ప్రాంతాలు రోడ్లు, కల్వర్లు కుంగాయి. అడుగడుగునా గుంతల రోడ్లతో ప్రయాణికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. అయినా సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

గజ్వేల్/మిరుదొడ్డి/చిన్నకోడూరు/నంగునూరు, సెప్టెంబరు 14 : గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలో ప్రధాన రోడ్లన్నీ ఛిద్రమయ్యాయి. పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ముట్రాజ్‌పల్లి వెళ్లే రోడ్డు పూర్తిగా ధ్వంసమైంది. ఇక గజ్వేల్-ప్రజ్ఞాపూర్ ప్రధాన రోడ్డులో అనేక చోట్ల గుంతలు ఏర్పడ్డాయి. వాహనదారులు ఈ గుంతల్లో పడి గాయాల పాలవుతున్నారు. గజ్వేల్-ప్రజ్ఞాపూర్ రింగ్‌రోడ్డులో సిటిజన్స్ క్లబ్ వద్ద వన్-వే రోడ్డు వేయకుండా పెండింగ్‌లో పెట్టడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రజ్ఞాపూర్‌లోని జగదేవ్‌పూర్ రోడ్డులో వరద ధాటికి సైడ్ బార్మ్‌లు కొట్టుకుపోయి మోకాలి లోతు గుంతలు పడ్డాయి. ఏదైనా పెద్ద వాహనం ఎదురుగా వస్తే కిందకి దింపుకున్న వాహనం సదరు గుంతలో పడే ప్రమాదమున్నది. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి ధ్వంసమైన రోడ్లకు మరమ్మతులు చేయాలని ఆయా మండలాల ప్రజలు కోరుతున్నారు. మిరుదొడ్డి మండలంలోని అల్వాల్ నుంచి తోగుట, సిద్దిపేట.. మిరుదొడ్డి నుంచి కాసులాబాద్, మోతె.. అందె చెప్యాల నుంచి మాధన్నపేట.. కొండాపూర్ నుంచి లక్ష్మీనగర్ ఆశ్రమం వద్దకు వెళ్లే ఆర్అండ్‌బీ, పీఆర్ రోడ్లు కంకరతేలి అధ్వానంగా మారాయి.


కంకర తేలిన కొండాపూర్ నుంచి లక్ష్మీనగర్ ఆశ్రమం వద్దకు వెళ్లే రోడ్డు

కుంగిన రోడ్డు, కల్వర్టు..

చిన్నకోడూరు మండల కేంద్రంలోని గంగపుత్ర సంఘం సమీపకాలనీలో మిషన్ భగీరథ పైపులైన్ వేయడానికి గతంలో సీసీ రోడ్డును తవ్వారు. పైపు లైన్ వేసిన తర్వాత చేపట్టిన మరమ్మతుల్లో నాణ్యాత ప్రవమాణాలు పాటించకపోవడంతో కొన్ని రోజులకే సీసీ రోడ్డు కుంగిపోయింది. నెలలు గడుస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని, రాత్రిల్లో ఇక్కడ ప్రమాదాలు జరుగుతున్నాయని కాలనీవాసులు, వాహనదారులు వాపోతున్నారు. నంగునూరు మండలం పాలమాకుల నుంచి వెంకటాపురం మీదుగా తిమ్మాపల్లి వెళ్లే రహదారిలోని కల్వర్టు కుంగింది. ఆరు నెలల క్రితమే కల్వర్టు పై బీటి రోడ్డు నిర్మించడంలో నాణ్యాతా ప్రమాణాలు పాటించకపోవడంతోనే కుంగిపోతున్నదని వాహనదారులు ఆరోపిస్తున్నారు. కల్వర్టు ఉన్నట్టు సూచికల బోర్డు కూడా పెట్టలేదని వాపోతున్నారు. అలాగే చిన్నకోడూరు మండలం మల్లారం నుంచి నంగునూరు మండలం పాలమాకుల మీదుగా వెంకటాపూర్ తిమ్మాయపల్లి బందారం వరకు రింగు రోడ్డు పనులు చేపట్టారు. విస్తరణ పనులకు సంబంధించి ఎలాంటి సూచికల బోర్డు లేకపోవడంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయన్నారు. ఇక పాలమాకుల గ్రామపంచాయతీ ముందు నుంచి వెంకటాపూర్ వెళ్లే రోడ్డు ఇటీవల కురిసిన వర్షాలకు కోతకు గురైందని వెంటనే మరమ్మతులు చేయాలని పలువురు కోరుతున్నారు..


చిన్నకోడూరు: చితికిన సీసీ రోడ్డు


నంగునూరు: వెంకటాపూర్ వద్ద కుంగిన కల్వర్టు


గజ్వేల్ పట్టణంలోని ముట్రాజ్‌పల్లి మూలమలుపు వద్ద రోడ్డుపై గుంతలు

కుట్టుమిషన్లు, ప్లేట్లు అందజేత


ప్రభుత్వ పాఠశాల బాలికకు కుట్టు మిషన్ బహుకరిస్తున్న స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి ఈవా ఫెల్‌నర్

పటాన్‌చెరు, సెప్టెంబరు 14: గ్రామీణ ప్రాంతాల్లోని బాలికల విద్య ఆర్థిక స్వావలంబనకు జర్మన్ ఆఫ్ రోజ్ స్వచ్ఛంద సంస్థ కృషి చేస్తోందని ఆ సంస్థ ప్రతినిధులు రాబర్ట్ ఫెల్‌నర్, ఈవాఫెల్‌నర్‌లు పేర్కొన్నారు. శనివారం పటాన్‌చెరు ప్రభుత్వ బాలికల ప్రాథమిక పాఠశాలలో 500 మంది విద్యార్థులకు ప్లేట్లు, ముగ్గురు బాలికలకు కుట్టుమిషన్లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ సంస్థ ఆధ్వర్యంలో బాలికలు ఎంబ్రాయిడరీ, అల్లికలపై శిక్షణ ఇచ్చి మెరిట్ ఆధారంగా సర్టిఫికెట్లను జారీ చేశామన్నారు. ముందుందు మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడుతామన్నారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం స్పందన, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు శేషయ్య, వీవీ. రావు, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ రిజర్వేషన్లలో క్రిమిలేయర్ విధానం అమలు చేయాలి

●దళిత వికాస సమితి రాష్ట్ర అధ్యక్షుడు సిద్దార్థ


సంఖపూర్ చేరుకున్న పాదయాత్ర

చేగుంట, సెప్టెంబరు14: దళితులకు సమ న్యాయం జరుగాలంటే ఎస్సీ రిజర్వేషన్లలో క్రిమిలేయర్ విధానం అమలు చేయాలని దళిత వికాస సమితి రాష్ట్ర అధ్యక్షుడు కిన్నెరా సిద్దార్థ అన్నారు. దళిత సమన్యాయం పాదయాత్ర నార్సింగి మండలం సంఖపూర్‌కు శనివారం చేరుకోగా దళితులు ఘనస్వాగతం పలికారు. అనంతరం సమావేశమై సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా సిద్దార్థ మాట్లాడుతూ 70 సంవత్సరాలుగా అమలవుతున్న ఎస్సీ రిజర్వేషన్ల ఫలాలు పొంది 3 శాతం మంది దళితులు సంపన్నవర్గంగా మారారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ రిజర్వేషన్లలో క్రిమిలేయర్ విధానం అమలు చేస్తూ చట్టం తీసుకువచ్చి నిరుపేద దళిత కుటుంబాలకు న్యాయం చేయాలన్నారు. ఈ యాత్ర 40 రోజుల పాటు కొనసాగి గద్వాల జిల్లా అలంపూర్‌లో ముగుస్తుందని తెలిపారు. కార్యక్రమంలో మెదక్ జిల్లా అధ్యక్షుడు దొమ నగేశ్, జిల్లా ప్రధాన కార్యదర్శి పిట్టల రాజు, నాయకులు పాల్గొన్నారు.

బైకుల దొంగ అరెస్టు

●18 వాహనాలు స్వాధీనం


శివ్వంపేటలో వివరాలను వెల్లడిస్తున్న ఎస్పీ ఉదయ్‌కుమార్ రెడ్డి

శివ్వంపేట, సెప్టెంబరు 14 : జల్సాలకు అలవాటుపడి పార్కింగ్ చేసిన ద్విచక్రవాహనాలను తస్కరించి విక్రయిస్తున్న వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను శివ్వంపేట పోలీస్‌స్టేషన్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ ఉదయ్‌కుమార్ రెడ్డి వెల్లడించారు. మండలంలోని కొత్తపేట రూప్లాతండాకు చెందిన జేర్పుల మోహన్ (27) హైదరాబాద్, కేపీహెచ్‌బీ, శివ్వంపేట, మనోహరాబాద్, నార్సింగి, సనత్‌నగర్, కొల్చారం, కూకట్‌పల్లి ప్రాంతాల్లో పార్కింగ్ చేసిన 17 బైకులు, ఒక స్కూటీ అపహరించాడు. ఇందులో 5 వాహనాలను నర్సాపూర్ మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఎడ్ల నరేష్‌కు విక్రయించారు. దీంతో వారిద్దని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. నిందితుల నుంచి 6 పల్సర్, 2 యూనికార్న్, 2 షైన్, 2 స్ప్లెండర్, 1 పాష్యన్ , 1 గ్లామర్, 1 హోండా, 1 హోండా ఆక్టివా స్వాధీనం చేసుకోగా.. మరో 2 వాహనాల అడ్రస్ గుర్తించ లేదు. అలాగే ఆగస్టు 30న శివ్వంపేట మండలం బోజ్యాతండాలో మధ్యాహ్నం ఆజ్మీర ఇంటి తాళాలు పగలగొట్టి రూ.55 వేలను దొంగలించారు. బాధితురాలు ఫిర్యాదు మేరకు నిందితుడి గుర్తించి విచారించగా చోరీకి పాల్పడినట్లు ఒప్పుకున్నాడు. అతడి నుంచి ఖర్చు చేయగా మిగిలిన రూ.20 వేలను రికవరీ చేశారు సమావేశంలో తూప్రాన్ డీఎస్పీ వెంకట్‌రెడ్డి, సీఐ కృష్ణ, ఎస్సై మహిపాల్ రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

దొంగకు రిమాండ్


నిందితుడిని మీడియాకు చూపుతున్నపోలీసులు

గజ్వేల్, సెప్టెంబర్ 14: దొంగతనం కేసు నిందితుడిని రిమాండ్‌కు తరలించినట్లు గజ్వేల్ అడిషనల్ ఇన్‌స్పెక్టర్ ముత్యంరాజు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 9న గజ్వేల్ మండలం దిలాల్‌పూర్‌కు చెందిన క్యాసారం సత్తవ్వ ఇంటికి తాళం వేసి కీని బయట సెల్ఫ్‌లో పెట్టి తన భర్తతో కలసి పని నిమిత్తం వేరే గ్రామానికి వెళ్లింది. 11న సాయంత్రం ఇంటికి తిరిగొచ్చి చూడగా బీరువాలోని రూ.80వేల నగదు, 20 తులాల వెండి కనిపించలేదు. దీంతో చోరీ జరిగిందని గ్రహించిన వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టిన పోలీసులు టెక్నాలజీ సహాయంతో దిలాల్‌పూర్ గ్రామానికి చెందిన సిరిసిల్ల మల్లయ్య(55)ను నిందితుడిగా గుర్తించి అతడి వద్ద నుంచి రూ.80 వేల నగదు, 20 తులాల వెండి పట్ట గొలుసులను స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించారు. కేసును త్వరగా చేధించిన గజ్వేల్ ఇన్‌స్పెక్టర్ సైదా, అదనపు ఇన్‌స్పెక్టర్ ముత్యంరాజు, ఏఎస్సైలు యాదగిరి, పండరి, కానిస్టేబుళ్ల నవీన్, రవి, నరేందర్, వెంకటేష్‌లను గజ్వేల్ ఏసీపీ పురుషోత్తంరెడ్డి అభినందించి, రివార్డు నిమిత్తం సీపీకి సిఫారసు చేశారు

కారు, ఆటో ఢీ.. వ్యక్తి మృతి


మృతి చెందిన ప్రభాకర్

మెదక్ కల్చరల్, సెప్టెంబరు 14 : ఆటోను కారు ఢీకొట్టడంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన మెదక్ మండలం మంబోజిపల్లి శివారులో చోటు చేసుకున్నది. మృతుడి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం కొల్చారం మండలం అంసాన్‌పల్లికి చెందిన తుమ్మలపల్లి ప్రభాకర్(45) వ్యవసాయం చేయడంతోపాటు ఆటో నడిపిస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. శుక్రవారం రాత్రి మెదక్ నుంచి ఇంటికి వస్తున్న క్రమంలో కారు అతివేగంగా వచ్చి ఆటోను ఢీకొట్టడంతో ప్రభాకర్ అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని మెదక్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. భార్య అమృత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

చెరువులో పడి యువకుడి మృతి


గంట శ్రీను

నర్సాపూర్, సెప్టెంబరు 14: ప్రమాదవశాత్తు చెరువులో పడి యువకుడు మృతిచెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఆవంచ గ్రామానికి చెందిన గంట శ్రీను(26) ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. వినాయకుడిని నిమజ్జనానికి తరలించేందుకు ట్రాక్టర్‌ను కడిగి తీసుకువస్తానని శనివారం చెరువు వద్దకు వెళ్లి శుభ్రం చేస్తుండగా ప్రమాదవశాత్తు అందులో పడి మృతి చెందాడు. ఈ మేరకు పోలీసులకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

బేస్ బాల్ పోటీల్లో సిద్దిపేట జిల్లా విజయం


విజయం సాధించిన సిద్దిపేట జిల్లా జట్టు

వర్గల్, సెప్టెంబరు 14 : నిర్మల్ జిల్లాలో జరుగుతున్న 5వ తెలంగాణ స్టేట్ జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ బేస్ బాల్ చాంపియన్‌షిప్‌లో సిద్దిపేట జిల్లా (అండర్ 15) బాలుర జట్టు విజయం సాధించినట్లు జిల్లా బేస్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు నిమ్మ రంగారెడ్డి తెలిపారు. శనివారం జిల్లా జట్టు నిర్మల్, మెడ్చల్ జట్లను ఓడించి ప్రీ క్వాటర్ ఫైనల్‌కు చేరినట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా బేస్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మధు యాదవ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ప్రవీణ్‌గౌడ్ పాల్గొన్నారు.

మోడల్ కళాశాల..!

● 300 సీట్లకు 120 మంది చేరిక
●చేరేందుకు విద్యార్థుల అనాసక్తి
●వృత్తివిద్యా కోర్సులు ఉంటే మేలు



నారాయణఖేడ్, సెప్టెంబరు 13: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మంచి ఆశయంతో మోడల్ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేసినప్పటికీ, విద్యార్థులు లేక కళాశాల వెలవెలపోతుంది. దేశ వ్యాప్తంగా 374 మోడల్ డిగ్రీ కళాశాలలను ఏర్పాటు చేస్తే, ఉమ్మడి రాష్ట్రంలో ఏడు, తెలంగాణలో రెండు నారాయణఖేడ్, ఎల్లారెడ్డిలలో మాత్రమే ఉన్నాయి. అయితే ప్రస్తుత ఎంపీ సురేష్ షెట్కార్ కృషితో జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోనే మోడల్ కళాశాలలు ఏర్పాటయ్యాయి. డిగ్రీ కళాశాల భవనాన్ని రూ.14 కోట్లు వెచ్చించి, అద్భుతంగా నిర్మించారు. ప్రభుత్వం దోస్త్ ద్వారా సీట్లను భర్తీ చేస్తుండడంతో, ఇప్పటివరకు మొదటి సంవత్సరంలో కేవలం 120 మంది మాత్రమే ప్రవేశం పొందారు. నారాయణఖేడ్‌లో బీఏ కు సంబంధించి తెలుగు, ఆంగ్ల మాధ్యమంలో బీకాం కంప్యూటర్, అప్లికేషన్, బీఎస్సీ బీజెడ్, బీఎస్సీ బీజెడ్‌సీఎస్, ఎంపీసీ, ఎంపీసీఎస్, సీబీఎస్‌ఈ తరగతులు ఉన్నాయి. మొదటి సంవత్సరంలో 300 సీట్లు ఖాళీగా ఉంటే, కేవలం 120 మంది మాత్రమే ప్రవేశం పొందారు. ద్వితీయ సంవత్సరంలో 100 మంది, తృతీయ సంవత్సరంలో 81 మంది విద్యార్థులు మాత్రమే ఉన్నారు. కళాశాలలో 900 మంది వరకు విద్యార్థులు చదువుకునే అవకాశం ఉన్నప్పటికీ, కేవలం 281 మంది మాత్రమే విద్యార్థులు ఉన్నారు. ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ నారాయణ రెగ్యులర్ కాగా, అన్ని విషయాలకు సంబంధించి బోధించడానికి నలుగురు కాంట్రాక్ట్ అధ్యాపకులు, 8 మంది గెస్ట్ ఫ్యాకల్టీ ఉన్నారు. బీఏ మినహా మిగతా విషయాల్లో ఆంగ్ల మాధ్యమం ఉండడంతో, ప్రవేశానికి విద్యార్థులు ఆసక్తి చూపడం లేదని తెలుస్తుంది. వృత్తి విద్యా కోర్సులు ఉంటే, విద్యార్థుల సంఖ్య పెరుగవచ్చునని పలువురు అంటున్నారు. ఏది ఏమైనా నారాయణఖేడ్‌లో అన్ని హంగులతో విశాలమైన స్థలంలో మోడల్ డిగ్రీ కళాశాల భవనాన్ని అప్పట్లో ఎంపీగా ఉన్న సురేష్ షెట్కార్, అప్పటి ఎమ్మెల్యే పట్లోళ్ల కిష్టారెడ్డిలు మంజూరు చేయించి, నిర్మింపజేసినప్పటికీ ఫలితం దక్కడం లేదు. మొదట్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా ఉన్నప్పటికీ, రానురాను విద్యార్థులు ప్రవేశం పొందక పోవడంతో వెలవెలపోతుంది.

విద్యార్థులు ప్రవేశం పొందే విధంగా అవగాహన కల్పిస్తున్నాం



ఈ కళాశాలలో విద్యార్థులు ప్రవేశం పొందే విధంగా అవగాహన కల్పిస్తున్నాం. కళాశాలలో అన్నివసతులు విశాలమైన భవనం ఉన్నప్పటికీ, తెలుగు మాధ్యమంలో తరగతులు లేక విద్యార్థులు ముందుకు రావడం లేదు. విశ్వవిద్యాలయంవారు తెలుగు మాధ్యమంలో తరగతులను ఏర్పాటు చేస్తే ప్రయోజనం ఉంటుంది. - నారాయణ, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్

ప్రభుత్వ పాఠశాలలకు చేయూతనందించాలి

● హనుమకొండ కలెక్టర్ ప్రావీణ్య


మాట్లాడుతున్న కలెక్టర్ ప్రావీణ్య

హసన్‌పర్తి, సెప్టెంబరు 14: పూర్వ విద్యార్థులు వారు చదువుకున్న ప్రభుత్వ పాఠశాలలకు చేయూతనందించాలని హనుమకొండ కలెక్టర్ ప్రావీణ్య సూచించారు. హసన్‌పర్తి ప్రభుత్వ పాఠశాల పూర్వ విద్యార్థి, ప్రస్తుత సంగారెడ్డి జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ కృషితో శనివారం ప్రభుత్వ పాఠశాల, జూనియర్ కళాశాలకు విరివిగా విరాళాలు వచ్చాయి. ఈక్రమంలో పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కళాశాల విద్యార్థులకు కలెక్టర్ ప్రావీణ్య రూ.7లక్షల విలువైన పోటీ పరీక్షల పుస్తకాలను అందజేశారు. అనంతరం ప్రావీణ్య మాట్లాడుతూ.. పాఠశాల, కళాశాల అభివృద్ధి కోసం సంగారెడ్డి ఎస్పీ చెన్నూరు రూపేష్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. దాతలను ఘనంగా సన్మానించారు. కార్యకమంలో తహసీల్దారు చల్ల ప్రసాద్, ఇన్‌స్పెక్టర్ వట్టి చేరాలు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ఫాజిల్, ప్రైవేటు విద్యా సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఓటరు ముసాయిదా జాబితా విడుదల

● పురుషుల కంటే మహిళలే అధికం



కోహెడలో అఖిలపక్ష నాయకుల సమక్షంలో ఓటర్ల జాబితాను ప్రదర్శిస్తున్న పంచాయతీ అధికారి దేవేందర్

కోహెడ, సెప్టెంబరు 14: పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జీపీల్లో వార్డులవారీగా సిద్ధం చేసిన ఓటరు జాబితాను పంచాయతీ అధికారులు వెల్లడించారు. కోహెడ మండలంలోని 27 గ్రామపంచాయతీలో 37,010 మంది ఓటర్లు ఉన్నట్లుగా పేర్కొన్నారు. ఈ జాబితాలను అన్ని జీపీల నోటీసు బోర్డులపై ఆయా కార్యదర్శులు పొందుపరిచారు. వీటిపై ఈనెల 14 నుంచి 21 వరకు అభ్యంతరాలు స్వీకరించనున్నారు. 28 వరకు వాటిని పరిష్కరించి 29న తుది జాబితా ప్రకటించనున్నారు.

మహిళా ఓటర్లే అధికం

కోహెడ మండలంలో 37,010 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో 18,694 మంది మహిళలు, 18,315 మంది పురుషులు ఉన్నారు. ఇందులో పురుషులతో పోల్చితే మహిళ ఓటర్లు 379 మంది అధికంగా ఉన్నారు. మండలంలో అత్యధికంగా శనిగరం గ్రామంలో 3,784 మంది ఓటర్లు, కోహెడ మండల కేంద్రంలో 3,580 మంది ఉన్నారు.

తిమ్మారెడ్డిపల్లి-కొమురవెల్లి రోడ్డును బాగుచేయరూ..

● మరికొద్దిరోజుల్లో మల్లన్న జాతర

● మరమ్మతులు చేపట్టాలని డిమాండ్

చేర్యాల, సెప్టెంబరు 13: చేర్యాల మండలం గుర్జకుంట క్రాస్‌రోడ్డు నుంచి కొమురవెల్లి మండలం ఐనాపూర్ శివారు రాజీవ్ రహదారి తిమ్మారెడ్డిపల్లి స్వాగతతోరణం వరకు ఆర్‌అండ్‌బీ పరిధిలో గల బీటీరోడ్డు పలు ప్రదేశాల్లో దెబ్బతిని ప్రమాదకరంగా మారింది. ఈ దారిపై చేర్యాల ప్రాంత ప్రజలు, కొమురవెల్లి మల్లన్న దర్శనం కోసం ఇదే రహదారి గుండా చేరుకుంటారు. అయితే గుర్జకుంట క్రాస్ రోడ్డు నుంచి తిమ్మారెడ్డిపల్లి వరకు పలు ప్రదేశాల్లో రోడ్డు దెబ్బతిని గుంతలమయవడంతో ప్రయాణీకులు నానాతంటాలు పడుతున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు మరింత దెబ్బతినడంతో చీకట్లో ప్రయాణించాలంటే భయాందోళన చెందుతున్నారు. మరికొద్దిరోజుల్లో కొమురవెల్లి మల్లన్న జాతర ప్రారంభంకానుండటంతో మూడు



కొమురవెల్లిలో బీటీరోడ్డుపై ఇటీవల మట్టి పోసినప్పటికీ దెబ్బతిని ఏర్పడిన గుంతలు

నెలలపాటు భక్తుల రాక భారీగా కొనసాగనుంది. ఈ నేపథ్యంలో రోడ్డు మరమ్మతులు చేపట్టాలని భక్తులు, స్థానికులు కోరుతున్నారు. ప్రమాదాలు చోటుచేసుకుంటున్నా ఆర్‌అండ్‌బీ అధికారులు పట్టించుకోకపోవడాన్ని నిరసిస్తూ స్థానికులు, సీపీఎం నాయకులు ఇటీవల కొమురవెల్లి మండల కేంద్రంలో నిరసన వ్యక్తంచేశారు. పలు ప్రదేశాల్లో డ్రైనేజీ, వర్షం నీరు నిలిచి చిత్తడిగా మారడంతో



మరమ్మతులకు నోచుకోక కంకర తేలిన కోనాయపల్లి-బందారం రోడ్డు

పోలీసులు, గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో తాత్కాలికంగా మట్టితో చదును చేసినా మూన్నాళ్లకే మళ్లీ గుంతలు ఏర్పడ్డాయి. ఐనాపూర్ శివారులో గుంతల వద్ద కంకర కుప్ప ప్రమాదకరంగా మారింది. ఆర్‌అండ్‌బీ అధికారులు స్పందించి గుర్జకుంట క్రాస్ రోడ్డు నుంచి రాజీవ్ రహదారి వరకు రోడ్డు మరమ్మతులు చేపట్టి ప్రమాదాల బారి నుంచి ప్రయాణికులను రక్షించాలని కోరుతున్నారు.



నంగునూరు మండలం కోనాయిపల్లి నుంచి బందారం వరకు వేసిన మట్టిరోడ్డు గుంతలతో అధ్వానంగా తయారైంది. ఈ రోడ్డుపై ప్రయాణించాలంటే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోందని స్థానికులు వాపోయారు. అధికారులు స్పందించి పాడైన రోడ్డుపై మొరం పోయించి బాగుచేయించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

- నంగునూరు

పాడితో మెరుగైన జీవనోపాధి: ఏపీఎం

చేర్యాల, సెప్టెంబరు 14: మహిళల ఆర్థికాభివృద్ధికి, వ్యవసాయానికి అనుసంధానంగా పాడితో మెరుగైన జీవనోపాధి లభిస్తుందని ఏపీఎం ప్రకాశం తెలిపారు. మండలంలోని ఆకునూర్, చిట్యాల, దొమ్మాట, వేచరేణి, నాగపురి గ్రామాల్లోని మహిళా సంఘాల సభ్యులకు బ్యాంకు రుణాల ద్వారా పాడిగెదేలు కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా ఏపీఎం మాట్లాడారు. ఇందిరా మహిళా శక్తి ప్రోగ్రాం కింద లబ్ధిదారులు పాడిగేదెలు కొనుగోలు చేశారన్నారు. హరియాణా రాష్ట్రంలో పర్యటించి లబ్ధిదారులకు నచ్చిన, అధిక పాల ఉత్పత్తి నిచ్చే పాడి గేదెలు కొనుగోలు చేయడం ద్వారా వారి జీవనోపాధి మరింత మెరుగ్గా ఉండనుందన్నారు. మహిళలు తీసుకున్న రుణాలను సద్వినియోగం చేసుకోవడంతో పాటు క్రమం తప్పక చెల్లించాలని సూచించారు.



హరియాణా రాష్ట్రం నుంచి కొనుగోలు చేసిన పాడిగేదెలతో లబ్ధిదారులు

పీఆర్టీయూ మండలాధ్యక్షుడిగా వెంకట్రాంరెడ్డి



వెంకట్రాంరెడ్డి

జగదేవ్‌పూర్, సెప్టెంబరు 14: పీఆర్టీయూ జగదేవ్‌పూర్ మండలాధ్యక్షుడిగా చిలుకూరి వెంకట్రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా రాత్లావత్ బొద్దునాయక్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని ఎన్నికల అధికారులు వేమారెడ్డి, నరసింహారెడ్డి, పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు శశిధర్‌శర్మ తెలిపారు. శనివారం జరిగిన సర్వసభ్య సమావేశంలో కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని చెప్పారు. అసోసియేట్ అధ్యక్షుడిగా నగేష్, ఉపాధ్యక్షుడిగా భగవాన్‌రెడ్డి, మహిళా ఉపాధ్యక్షురాలిగా అనురాధ, కార్యదర్శిగా రంజిత్‌కుమార్, మహిళా కార్యదర్శులుగా విజయలక్ష్మి, గోపికల ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరు రెండేళ్లపాటు కొనసాగుతారని తెలిపారు. ఈ సందర్భంగా నూతన మండలాధ్యక్షుడు వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ మండలంలోని ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడానికి తాను ఎల్లవేళలా అందుబాటులో ఉంటానన్నారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి, పత్రికా సంపాదక వర్గ సభ్యులు జైపాల్‌రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, రఘురాములు, మండల విద్యాధికారి ఉదయభాస్కర్‌రెడ్డి, మండల నోడల్ ఆఫీసర్ మాధవరెడ్డి, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అనసూయ, శ్రీనివాస్, స్వామి, రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర్, రాష్ట్ర, జిల్లా బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే టీపీటీఎఫ్ లక్ష్యం



హరికృష్ణ



నాగయ్య

నంగునూరు, సెప్టెంబరు 14: దీర్ఘకాలికంగా ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా టీపీటీఎఫ్ పనిచేస్తున్నదని ఆ సంఘం అధ్యక్షుడు పొన్నమల్ల హరికృష్ణ అన్నారు. శనివారం టీపీటీఎఫ్ మండల అధ్యక్షుడిగా మరికృష్ణ(పాలమాకుల), ఉపాధ్యక్షులుగా రామకృష్ణ, ఎం.వెంకట్, పి.విజయరాణి, ప్రధాన కార్యదర్శిగా నాగయ్య(అరెపల్లి), కార్యదర్శులు జి.గణపతి మధుసూదన్‌రెడ్డి, అంబిక, సరోజ, జిల్లా కౌన్సిల్ సభ్యులుగా రాజిరెడ్డి, తిరుపతి, రాజు, సరోజ, ఆడిట్ కమిటీ సభ్యులుగా మహమూద్ అలీలను ఏకగ్రీవంగా ఎనుకున్నట్లు తెలిపారు. మండల స్థాయిలో జరిగిన ఎన్నికలకు అబ్జర్వర్‌గా రాష్ట్ర నాయకులు పొన్నమల్ల రాములు వ్యవహరించినట్లు తెలిపారు.

బస్సు పునఃప్రారంభం

చేర్యాల, సెప్టెంబరు 14: చేర్యాల మండలం చుంచనకోట నుంచి వీరన్నపేట వరకు సీపీఎం పోరాట ఫలితంగానే బస్సు పునఃప్రారంభమైనట్లు సీపీఎం మండల కమిటీ సభ్యుడు గొర్రె శ్రీనివాస్ తెలిపారు. మూడునెలలుగా గ్రామానికి బస్సు సౌకర్యం నిలిపోయిందన్నారు. ఇరుగ్రామాల మధ్య రోడ్డు గుంతలమయంగా మారడంతో మరమ్మతులు చేపట్టాలని ఎంపీడీవో కార్యాలయం ఎదుట నిరసన తెలియజేశామన్నారు. స్పందించిన అధికారులు పాడైన రోడ్డుకు మరమ్మతులు చేసి బస్సు పునరుద్ధరణకు సహకరించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

కోటగిరి యాదగిరికి డాక్టరేట్



యాదగిరి

సిద్దిపేట రూరల్, సెప్టెంబరు 14: సిద్దిపేట రూరల్ మండలం వెంకటాపూర్ గ్రామవాసి కోటగిరి యాదగిరి ఉస్మానియా విశ్వవిద్యాలయ లైబ్రరీ సైన్స్ విభాగంలో డాక్టరేట్ పట్టా అందుకోనున్నారు. డాక్టర్ ఎం.ఆర్. మురళీప్రసాద్ (సెస్) హైదరాబాద్ పర్యవేక్షణలో 'ఇంపాక్ట్ ఆఫ్ ఎనలిస్ట్ ఆన్ జర్నల్ సబ్‌స్క్రిప్షన్ అండ్ కలెక్షన్ డెవలప్‌మెంట్ ఇన్ అకడమిక్ లైబ్రరీస్ ఇన్ తెలంగాణ' అనే అంశంపై చేసిన పరిశోధనకు సమర్పించిన గ్రంథాన్ని పరిశీలించిన ఉస్మానియా యూనివర్సిటీ అధికారులు యాదగిరికి పీహెచ్‌డీ పట్టాను ప్రదానం చేస్తున్నట్లు ప్రకటించారు. యాదగిరి ప్రస్తుతం కొండపాక ప్రభుత్వ గురుకుల జూనియర్ కళాశాలలో లైబ్రేరియన్‌గా పనిచేస్తున్నారు. యాదగిరిని లైబ్రరీ సైన్స్ అధ్యాపకులు, తోటి అధ్యాపకులు, బంధుమిత్రులు అభినందించారు.

సమాచారం

విద్యాధరి క్షేత్రానికి కంప్యూటర్ బహూకరణ

వర్గల్, సెప్టెంబరు 14: జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వర్గల్ విద్యాధరి క్షేత్రానికి శనివారం వర్గల్ బ్యాంక్ ఆఫ్ బరోడా వర్గల్ బ్రాంచ్ మేనేజర్ మౌనిక కంప్యూటర్‌ను బహూకరించారు. ఈ సందర్భంగా ఆలయంలో విద్యా సరస్వతీ అమ్మవారికి పూజలు నిర్వహించి అనంతరం ఆలయ కమిటీ సభ్యులకు కంప్యూటర్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు సత్యనారయణ, కమిటీ సభ్యులు రంగయ్య, వెంకట్రాంరెడ్డి, బాల్‌రెడ్డి, శశికాంత్ పాల్గొన్నారు.

పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా గాలయ్య

దుబ్బాక, సెప్టెంబరు 14: పద్మశాలి సంఘం దుబ్బాక అధ్యక్షుడిగా జిందం గాలయ్యను ఎన్నుకున్నారు. ఎన్నికలను తలపించే విధంగా పద్మశాలి సంఘం ఎన్నికలు జరిగాయి. ఉపాధ్యక్షుడిగా గూడూరి ఎల్లప్ప, ప్రధాన కార్యదర్శిగా బింగి రమేష్, సహాయ కార్యదర్శిగా సామలేటి అర్జున్, కోశాధికారిగా గురుచరణ్‌లు ఎన్నికయ్యారు.

'సీఎం సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలి'

జజ్వేల్, సెప్టెంబరు 14: సీఎం సహాయనిధి పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గజ్వేల్ మండలం శ్రీగిరిపల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. గ్రామానికి చెందిన అన్నెబోయిన వెంకటేశ్‌కు సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కును శనివారం అందజేశారు. ఆయనవెంట మాజీ ఉపసర్పంచ్ కుమార్, నాయకులు రవిందర్‌రెడ్డి, యాదగిరి, కన్నాయాదవ్, స్వామి, గణేశ్, లచ్చయ్య తదితరులున్నారు.

ఘనంగా హిందీ దినోత్సవం

మర్కుక్, సెప్టెంబరు 14: మర్కుక్ మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హిందీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హిందీ ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎస్‌కె.లతి, సైదా, నరోత్తంరెడ్డి, షేక్ సైదులు, శ్రీనివాస్, యాదిరెడ్డి, ఫణీంద్రుడు, విద్యాకర్‌రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, పద్మాదేవి పాల్గొన్నారు.

విద్యార్థులు కష్టపడి చదువుకోవాలి

జహీరాబాద్,సెప్టెంబరు 14: విద్యార్థులు కష్టపడి చదువుకోవాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు, మాజీ డీసీసీబీ చైర్మన్ జైపాల్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలంలోని మల్‌చెల్మ, తదితర గ్రామంలో విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లను అందజేశారు.

సీతారాం ఏచూరి మరణం తీరని లోటు

గజ్వేల్/చేర్యాల/మద్దూరు/సిద్దిపేట అర్బన్/మర్కుక్/హుస్నాబాద్, సెప్టెంబరు 14: సీతారాం ఏచూరి మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటని సీఐటీయూ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు సందబోయిన ఎల్లయ్య, యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు వలిఅహ్మద్, రాష్ట్ర నాయకులు సత్యనారాయణ అన్నారు. సీతారాం ఏచూరి సంతాప సభను ప్రజా సంఘాల కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు రంగారెడ్డి, వెంకటాచారి, అఫ్జల్ పాల్గొన్నారు. కొమురవెల్లి మండలం మర్రి ముత్యాల గ్రామంలో సీపీఎం గ్రామశాఖ ఆధ్వర్యంలో సీతారాం ఏచూరి సంస్మరణ సభను నిర్వహించారు. జిల్లా కమిటీ సభ్యులు, నక్కల యాదవరెడ్డి, బద్దిపడిగె కృష్ణారెడ్డి, సురేందర్‌రెడ్డి, మైపాల్ బాల్‌రాజ్, దుర్గయ్య, సత్తయ్య తదితరులు నివాళులర్పించారు. మద్దూరు మండల కేంద్రంలోని తాజ్‌గార్డెన్‌లో సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో నారదాసు కనకయ్య అధ్యక్షతన ఏర్పాటుచేసిన ఏచూరి సంతాప సభలో మండల కార్యదర్శి ఆలేటి యాదగిరి మాట్లాడారు. సిద్దిపేటలో ఏచూరి సంతాప సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి మాట్లాడారు. ఈ సంతాప సభలో జిల్లా కార్యవర్గ సభ్యులు గోపాలస్వామి, సీనియర్ నాయకులు నక్కల యాదవరెడ్డి, సీపీఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్



గజ్వేల్ పట్టణంలో నిర్వహించిన సంతాప సభలో నివాళులర్పిస్తున్న నాయకులు

తదితరులు పాల్గొన్నారు. సీఐటీయూ, కేవీపీఎస్ ఆధ్వర్యంలో మర్కుక్ మండల కేంద్రంలో ఏచూరి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి సందబోయిన ఎల్లయ్య, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కృష్ణమూర్తి, మర్కుక్ మాజీ సర్పంచ్ నరసింహులు మాట్లాడారు.

పేదల పక్షాన నిలిచిన 'ఏచూరి'

హుస్నాబాద్, సెప్టెంబరు 14: సీపీఎం నేత సీతారాం ఏచూరి మృతి పేదలకు తీరనిలోటని బీఆర్ఎస్ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున్‌రెడ్డి అన్నారు. శనివారం ఆయన హుస్నాబాద్‌లో విలేకరులతో మాట్లాడారు. విద్యార్థి దశ నుంచే పేదల పక్షాన ఉంటూ పోరాడిన నాయకుడని కొనియాడారు.

ఉప్పొంగిన అభిమానం

● దారంతో హరీశ్‌రావు చిత్రం వేసిన రాధా కలెక్షన్ షాపింగ్ యాజమాన్యం



ధారాలతో అల్లి చిత్రపటాన్ని హరీశ్‌రావుకు అందజేస్తున్న అభిమానులు

సిద్దిపేట టౌన్, సెప్టెంబరు 14: సిద్దిపేట పట్టణంలో రాధా కలెక్షన్ షాపింగ్‌మాల్ యజమానులు మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావుపై ప్రత్యేక అభిమానాన్ని చాటుకున్నారు. నూతనంగా షాపింగ్‌మాల్ ప్రారంభించిన సిద్దిపేట పట్టణానికి చెందిన ప్రవీణ్, రాధ దంపతులు దారాలతో అల్లిన హరీశ్‌రావు చిత్రపటాన్ని శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ దారం అల్లికకు దాదాపు 15 రోజులు పట్టిందని చెప్పారు. దీంతో వారి అభిమానానికి హరీశ్‌రావు మంత్ర ముగ్ధుడైయ్యాడు. వారిని అభినందిస్తూ మీ అభిమానాన్ని ఎల్లప్పుడూ గుర్తుపెట్టుకుంటానని ధన్యవాదాలు తెలిపారు.

పార్టీ ఫిరాయింపులపై మాట్లాడే నైతిక హక్కు లేదు

● గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్‌ఖాన్

గజ్వేల్, సెప్టెంబరు 14: పార్టీ ఫిరాయింపులపై మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎస్‌కు లేదని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్‌ఖాన్ అన్నారు. గజ్వేల్ పట్టణంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పదేళ్ల కాలంలో 32 మంది ఎమ్మెల్యేలను బీఆర్ఎస్ పార్టీలో చేర్చుకుని, ఏ ఒక్కరిపై అనర్హత వేటు వేయలేదని, దళిత నాయకుడు ప్రతిపక్ష నేతగా ఉంటే చూడలేకపోయిన నీచ చరిత్ర కేసీఆర్‌దన్నారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతీయడానికి కేసీఆర్ కుట్ర పన్నుతుండగా, అందులో ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి పావుగా మిగిలిపోక తప్పదన్నారు. పేదల సంక్షేమానికి



విలేకరులతో మాట్లాడుతున్న సర్దార్‌ఖాన్

పెద్దపీట వేస్తున్న సీఎం రేవంత్‌రెడ్డిపై విమర్శలు చేస్తే కాంగ్రెస్ శ్రేణులు క్షమించరని, తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఆయనవెంట డీసీసీబీ మాజీ డైరెక్టర్ కుంట్ల లక్ష్మారెడ్డి, అజ్గర్, దప్పు గణేష్, కొడకండ్ల బాలు, అహ్మదీపూర్ బాలాగౌడ్ ఉన్నారు.

రామాయంపేట కాలువలోకి నీరు వదలండి

● అధికారులను కోరుతున్న రైతులు



కాలువలో చుక్క నీరు లేని దృశ్యం

గజ్వేల్, సెప్టెంబరు 14: రామాయంపేట కాలువలోకి సాగునీటిని విడుదల చేయాలని గజ్వేల్ మండల రైతులు కోరుతున్నారు. వర్షాకాలం అయినప్పటికీ బోరు బావుల్లో నీటి శాతం పెరగకపోవడంతో కాలువ నీటిపైనే ఆధారపడి గజ్వేల్ మండలంలోని బంగ్లావెంకటాపూర్, మక్తమాసాన్‌పల్లి గ్రామాల రైతులు పంటలను సాగు చేస్తున్నారు. వానాకాలం సీజన్‌లో వరిని సాగు చేయడంతో బోరుబావుల్లో నీటి ఊటలు పెరగకపోవడంతో రైతులు కాలువ వైపే చూస్తున్నారు. ఈ క్రమంలో కొండపోచమ్మ సాగర్ జలాశయం నుంచి 15 రోజుల క్రితం వరకు విడుదల చేసిన నీటిని అధికారులు నిలిపివేయడంతో తమ పంటలు ఎండిపోతున్నాయని, వెంటనే అధికారులు స్పందించి నీటిని విడుదల చేయాలని రైతులు కోరుతున్నారు.

విద్యుత్‌శాఖ సమస్యలను పరిష్కరించాలి

మెదక్, సెప్టెంబరు 14: విద్యుత్ శాఖలో ఉన్న పలు సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ సచివాలయంలో ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహను కాంగ్రెస్ మెదక్ నాయకుడు గోనెల రాకేష్ కలిశారు. ఈ సందర్భంగా విద్యుత్‌శాఖలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రాన్ని అందజేశారు. మెదక్ పట్టణంలో జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికల గురించి వారితో చర్చించినట్టు రాకేష్ తెలిపారు.



మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న రాకేష్

'మూడు మండలాలను కరీంనగర్‌లో కలపాలి'

హుస్నాబాద్, సెప్టెంబరు 14: సిద్దిపేట జిల్లాలో ఉన్న హుస్నాబాద్, అక్కన్నపేట, కోహెడ మండలాలను తిరిగి కరీంనగర్ జిల్లాలో కలపాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు పిడిశెట్టి రాజు ఒక ప్రకటనలో కోరారు. ఈ మూడు మండలాలను కరీంనగర్ జిల్లాలోనే ఉండాలని గతంలో నిరాహార దీక్ష కూడా చేశామన్నారు. ఈ విషయం ప్రస్తుత మంత్రి పొన్నం ప్రభాకర్‌కు కూడా తెలిసిన విషయమేనన్నారు. ఇక్కడి ప్రజల ఆకాంక్షను నెరవేర్చాలని కోరారు.

అంగన్‌వాడీ కేంద్రంలో అన్నప్రాసన



అన్నప్రాసనలో అంగన్‌వాడీ సిబ్బంది, తల్లులు తదితరులు

సిద్దిపేట అర్బన్, సెప్టెంబరు 14: సిద్దిపేట అర్బన్ మండలం బొగ్గులోనిబండ అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం పిల్లలకు అన్నప్రాసన నిర్వహించారు. అనంతరం గర్భిణులకు, బాలింతలకు పోషకాహారంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ వసంత మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రంలో అందించే పౌష్టికాహారాన్ని బాలింతలు, గర్భిణులు రోజువారీగా తీసుకోవాలని సూచించారు. చిరుధాన్యాలు, ఆకుకూరలు తినడం వల్ల మల్టీ విటమిన్స్ అందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం విజయ, అంగన్‌వాడీ టీచర్ స్వప్న, ఆయా యాదమ్మ, గర్భిణులు, బాలింతలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

రూ.300 చెల్లిస్తే స్టిక్కర్, లక్ష ఇన్సూరెన్స్

● మహిళా రక్షణ అభయయాప్‌పై డ్రైవర్ల అవగాహన



ఆటో, క్యాబ్ డ్రైవర్లకు అభయయాప్‌పై అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ

చేర్యాల, సెప్టెంబరు 14: రూ.300 చెల్లిస్తే అభయయాప్ స్టిక్కర్‌తో పాటు డ్రైవర్‌కు రూ.లక్ష ఇన్సూరెన్సూ కల్పిస్తామని, ఆటో, క్యాబ్ డ్రైవర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఐ రాజుగౌడ్ సూచించారు. శనివారం కొమురవెల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఆటో, క్యాబ్ డ్రైవర్లకు మహిళా రక్షణ అభయయాప్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడారు. ప్రభుత్వం మహిళల రక్షణకు తీసుకువచ్చిన అభయయాప్‌తో డ్రైవర్ పూర్తి వివరాలతో పాటు ఫోన్ నెం.ఆటో నెం. వివరాలు నమోదు చేసి ఉంటాయన్నారు. ఆటోల్లో ప్రయాణిస్తున్న ప్రయాణికులకు కన్పించే విధంగా అతికిస్తారన్నారు. వీటిని జీపీఎస్ సిస్టమ్ ద్వారా పోలీసు కంట్రోల్‌లోని కమాండ్ కంట్రోల్‌కు అనుసంధానం చేస్తారని తెలిపారు. ఒంటరిగా ప్రయాణిస్తున్న మహిళలకు రక్షణగా ఉంటుందన్నారు.

రోడ్డు ప్రమాదంలో సీనియర్ ఫొటోగ్రాఫర్ మృతి



రాజేందర్ (ఫైల్)

సిద్దిపేట క్రైం, సెప్టెంబరు 14: చిత్తూరు జిల్లాలోని మొగిలి ఘాట్‌లో శుక్రవారం రాత్రి లారీ బస్సును ఢీకొన్న ఘటనలో తెలంగాణ రాష్ట్రం సిద్దిపేటకు చెందిన సీనియర్ ఫొటోగ్రాఫర్ బల్ల రాజేందర్ మృతిచెందారు. 1980 నుంచి సిద్దిపేటలో ఫొటోగ్రాఫర్‌గా పనిచేస్తున్న ఈయన భారత్‌నగర్‌లో శ్రీ రాజరాజేంద్ర ఫొటో స్టూడియోను నిర్వహించారు. ఎంతోమంది ఫొటోగ్రాఫర్లకు శిక్షణ ఇచ్చి తీర్చిదిద్దారు. కొంతకాలం సిద్దిపేట ఫొటోగ్రాఫర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా సేవలందించారు. నిరుపేద అయిన రాజేందర్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు, ఫొటోగ్రాఫర్లు విజ్ఞప్తి చేశారు. మృతుడికి కూతురు, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఆదివారం రాజేందర్ అంత్యక్రియలు జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు.

వినాయక మండపాల వద్ద హరీశ్‌రావు పూజలు

కొండపాక, సెప్టెంబరు 14: కొండపాక మండలంలో రుద్ర యూత్ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటుచేసిన వినాయక మండపంలో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు శనివారం సాయంత్రం పూజలు చేశారు. యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణలో పాల్గొన్నారు. ఆయన వెంట ఎమ్మెల్సీ యాదవరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

●**చేర్యాల:** చేర్యాల పట్టణంలోని శ్రీసాయి కేపీఆర్‌నగర్‌లో ఏర్పాటు చేసిన గణనాథుడిని మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి సందర్శించిన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నప్రసాద దాతగా వ్యవహరించి భక్తులకు అన్నప్రసాదాన్ని వడ్డించారు. అనంతరం నాయకులు కొమ్మూరికి సచిన్ స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో శాలువా కప్పి మెమోంటోతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆడెపు చంద్రయ్య, ఆడెపు నరేందర్, కొమ్ము రవితో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

●**సిద్దిపేట రూరల్:** సిద్దిపేట రూరల్ మండలం రాఘవాపూర్, పుల్లూరు, బచ్చాయిపల్లి గ్రామాల్లో యువజన సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయ మండపాల వద్ద పూజలో సామాజిక సేవాకర్త రాజేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

●**హుస్నాబాద్:** హుస్నాబాద్ పట్టణం శివాజీనగర్‌లోని దాస అంజనేయస్వామి ఆలయం వద్ద వినాయక మండపంలో శనివారం మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత గణపతి హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఆకుల వెంకట్, కౌన్సిలర్లు అయిలేని శంకర్‌రెడ్డి, పచ్చిమట్ల రవీందర్, రాహుల్ తదితరులున్నారు. అలాగే పట్టణంలోని రేషన్‌షాపులో గ్యాస్ సబ్సిడీ లబ్ధిదారులకు సబ్సిడీ పత్రాలు పంపిణీ చేశారు.



కొండపాక: దుద్దెడలో వినాయక మండపంలో పూజల్లో మాజీ మంత్రి హరీశ్‌రావు

●**కుకునూరుపల్లి:** మండల కేంద్రం శివానంద కాలనీలో ఏర్పాటు చేసిన గణనాథుడు వద్ద శుక్రవారం రాత్రి సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. కార్యక్రమంలో ఎన్ఆర్ఈజీఎస్ సభ్యురాలు సద్గుణరవీందర్ పాల్గొన్నారు.

●**సిద్దిపేట అర్బన్:** సిద్దిపేట అర్బన్ మండలం పొన్నాల మదిర గాంధీనగర్‌లో శనివారం మహిళలు కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే బట్టి రామన్నపల్లిలో అన్నదానం చేపట్టారు.

●**సిద్దిపేట కల్చరల్:** సిద్దిపేట పట్టణంలోని గణేష్‌నగర్ ప్రసన్నాంజనేయస్వామి చారిటబుల్ ట్రస్ట్, ప్రసన్నాంజనేయ స్వామి మహిళా గోష్ఠి సంయుక్తంగా ఏర్పాటుచేసిన మట్టి గణపతి వద్ద శనివారం సామూహిక కుంకుమార్చన, లక్ష ఉండ్రాళ్ల పూజ నిర్వహించారు. ఆదర్శనగర్‌నగర్ ఉమెన్స్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయకుడి వద్ద, భారత్‌నగర్‌లో ఈశ్వర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విఘ్నేశ్వరుడి వద్ద కుంకుమార్చనలు నిర్వహించారు. అలాగే సిద్దిపేటలోని కాకతీయ టెక్నో స్కూల్‌లో



చేర్యాలలో అన్నప్రసాద వితరణ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి

ఏర్పాటుచేసిన వినాయకుడి మండపం వద్ద శనివారం సాయంత్రం దీపారాధన చేశారు. ట్రస్మా స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గు మల్లారెడ్డి జ్యోతిని వెలిగించారు. ప్రిన్సిపల్ కవిత, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

●**మర్కుక్:** మర్కుక్ మండల పరిధిలోని చేబర్తి గ్రామంలో బబ్బూరి రాందాస్‌గౌడ్ ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథులుగా మాజీ జడ్పీటీసీ ఎంబరి మంగమ్మరాంచంద్రం, మాజీ వైస్ ఎంపీపీ బాల్‌రెడ్డి, ఎస్ఐ దామోదర్‌లు హాజరయ్యారు.

●**నంగునూరు:** నంగునూరు మండలంలోని నాగరాజుపల్లి, గట్ల మల్యాల, నంగునూరు, పాలమాకుల తదితర గ్రామాల్లో యువజన సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాల వద్ద ప్రముఖ వ్యాపారవేత్త వంగ రాజేశ్వర్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు.

●**ములుగు:** ములుగులోని గణనాథుని వద్ద ఎస్ఐ విజయ్‌కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనతో బొడ్డు అంజితో పాటు యువకులు ఉన్నారు.